ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physics), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA
VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 186 శుక్రవారం 11-07-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## కేసీఆర్‌కు వైద్య పరీక్షలు!

**యశోద ఆస్పత్రిలో ఉదయం నుంచి సాయంత్రం దాకా ఉన్న బీఆర్ఎస్ అధినేత**



**హైదరాబాద్ సిటీ, జూలై 10 :** బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మరోసారి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇటీవల అస్వస్థతకు గురైన కేసీఆర్ చికిత్స నిమిత్తం సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. డిశ్చార్జి అనంతరం ఆయన నందినగర్‌లోని తన నివాసానికి వెళ్లి విశ్రాంతి తీసుకుంటున్నారు. వైద్యుల సలహా మేరకు గురువారం కేసీఆర్ మరోసారి ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం 9.30 గంటలకు ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలన్నీ పూర్తయిన తర్వాత సాయంత్రం 6.30 గంటలకు కేసీఆర్ ఇంటికి వెళ్లిపోయారు.

# వేడెక్కుతున్న రాజకీయాలు





**హైదరాబాద్, జూలై 10,** తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతుంది. బీఆర్ఎస్ నేతలు ఎన్నిలకు మూడేళ్ల ముందే రా రమ్మంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసురుతున్నారు. ప్రతి చిన్న విషయానికి సై అంటే సై అంటున్నారు. ఎన్నికలకు తెలంగాణలో ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమరం కోసమే ఈరకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ తాము అమలుచేస్తున్న సంక్షేమపథకాలపై చర్చకుసిద్ధమని ప్రకటించారు. అయితే ఇందుకు తాము సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ కు వస్తున్నామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దమ్ముంటే పాలనచేయాలని, సంక్షేమాన్ని అమలు చేయాలని, లేకుంటే అధికారాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే పాలనఎలా చేయాలో చూపిస్తామని కేటీఆర్ అన్నారు. తాను చర్చకు సిద్ధమని ప్రెస్ క్లబ్ కు వస్తే తోకముడుచుకు పోయారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు పాలన చేసే రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. ఏ వేదిక అయినా.. ఏ ప్లేస్ అయినా తాను చర్చకు రావడానికి సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీకి తిరుగుతూ ముడుపులు అందిస్తూ పదవులను కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ప్రజా సంక్షేమాన్నిపక్కనపెట్టి పదవులను కాపాడుకోవడానికే కాలాన్నివెచ్చిస్తున్నారన్నారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కేటీఆర్ తన సోదరి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫ్రస్టేషన్ లో ఉన్నారని, ముందు తన ఇంట్లో జరుగుతున్న సమస్యలను పరిష్కరించుకుని అప్పుడు చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నేతలు ప్రతి సవాల్ విసిరారు. అయ్య ఫామ్ హౌస్ లో పడుకున్నాడని, ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి కూడా రావడం లేదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. తాము ఏ పాయింట్ పైనేనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. మొత్తం మీదస్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈరకమైన సవాళ్లు, ప్రతి సవాళ్లు తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఎక్కువయ్యాయన్నది వాస్తవం.

## ప్రభాకర్‌రావు అరెస్టుకు అనుమతివ్వండి!

- ఆయన విచారణకు సహకరించడం లేదు
- సుప్రీంకోర్టులో పిటిషన్ వేయనున్న సిట్



**హైదరాబాద్/సూర్యాపేట క్రైం, జూలై 10 :** ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు గురువారం ఢిల్లీ వెళ్లారు. ప్రభాకర్‌రావు విచారణకు సహకరించడం లేదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు డీసీపీ విజయకుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీ వెళ్లినట్లు తెలిసింది. ప్రభాకర్‌రావును వచ్చే నెల 5 వరకు అరెస్టు చేయొద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉపశమనాన్ని రద్దు చేయాలని కోరుతూ పిటిషన్ వేయనున్నట్లు సమాచారం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు హాజరవుతున్న ప్రభాకర్‌రావు దర్యాప్తు అధికారులకు సహకరించడం లేదని, 40గంటలు విచారించినా ట్యాపింగ్ వెనక ఉన్నదెవరన్న విషయాలను ఆయన బయటపెట్టడం లేదని అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేయనున్నారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, మోసపూరిత విధానాలను అనుసరించారని విచారణలో స్పష్టమైందని చెప్పనున్నారు. అయితే, ఫోన్ ట్యాపింగ్‌కు ప్రేరేపించింది ఎవరు? జర్నలిస్టులు, వ్యాపారులు, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, రాజకీయ నాయకుల ఫోన్ల ట్యాపింగ్‌కు ఆదేశాలిచ్చిందెవరనే విషయాన్ని నిర్ధారించుకోవాలంటే ప్రభాకర్‌రావును కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం ఉందని చెప్పనున్నారు.

### ఈ నెల 27న జీపీవో ఎంపిక పరీక్ష

గ్రామపాలనాధికారుల(జీపీవో) ఎంపికకు సంబంధించి ఈ నెల 27న మరోసారి పరీక్ష నిర్వహిస్తామని భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ తెలిపారు. మాజీ వీఆర్‌వో, వీఆర్ఏలకు గ్రామపాలనాధికారులుగా అవకాశం కల్పించేందుకు గతంలో ఒకసారి పరీక్ష నిర్వహించారు. ఆ సమయంలో కేవలం 3450 మంది మాత్రమే ఎంపికయ్యారు.



# బీసీలకు 42% రిజర్వేషన్లు

- ఆర్డినెన్స్ మార్గంలో అమలుకు మంత్రివర్గ నిర్ణయం
- పంచాయతీరాజ్ చట్టం-2018కు సవరణలు
- మండలం, జిల్లా, రాష్ట్రం యూనిట్లుగా రిజర్వేషన్లు
- మరో 22,033 కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు
- ఎమిటీ, సెయింట్ మేరీలకు వర్సిటీల హెూదా
- 3 అధునాతన గోశాలల ఏర్పాటుకు నిర్ణయం
- నాలుగు గంటలపాటు సాగిన క్యాబినెట్ భేటీ

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు

**హైదరాబాద్, జూలై 10:** రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరించి, ఆర్డినెన్స్‌ను తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లను వర్తింపజేస్తారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కట్టుబడి, తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రివర్గం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. మధ్యాహ్నం 3.30 నుంచి నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్యాబినెట్ సమావేశ వివరాలను విలేఖర్లకు వివరించారు. మార్చి నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఆమోదించారు. అయితే, వాటికి రాష్ట్రపతి ఆమోదం పొందడం ఆలస్యం కావడంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లను నెల రోజుల్లో ఖరారు చేయాలంటూ ఇటీవల హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో గురువారం సమావేశమైన మంత్రివర్గం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించింది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను నియమించింది. రాష్ట్ర ప్రణాళిక విభాగం అధ్వర్యంలో కుల గణనను చేపట్టింది. వీటి ఆధారంగానే అసెంబ్లీలో రిజర్వేషన్ల బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్నది. అందుబాటులో ఉన్న ఎంపిరికల్ డేటా ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఖరారు చేసింది. సర్పంచి, ఎంపీటీసీ పదవులకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల ఖరారుకు మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా యూనిట్‌గా తీసుకోవాలని, జడ్పీ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరిస్తూ ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని నిర్ణయించారు. విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను అసెంబ్లీలో ఆమోదింపజేసుకుని, గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ మంత్రి, ఇతర మంత్రులు అనేక పర్యాయాలు ఢిల్లీకి వెళ్లి సంబంధిత మంత్రులు, అధికారులతో చర్చించారని తెలిపారు. అధికారులు కొర్రీలు వేస్తూ సాగదీస్తూ ఉండటంతో అడ్వొకేట్ జనరల్‌ను రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి పిలిపించి చర్చించామన్నారు. న్యాయపరంగా భవిష్యత్తులో చిక్కులు రాకుండా చూసేందుకు తగిన జాగ్రత్తలు తీసుకొని ఆర్డినెన్స్ మార్గంలో రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ప్రకటించారు. ఇందుకు గాను పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరిస్తూ ఆర్డినెన్స్‌ను తెస్తామన్నారు.

### బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ నిర్ణయం..

# జాగృతి విజయమే

**జై తెలంగాణ అనని వ్యక్తి.. సీఎం అయ్యారు: ఎమ్మెల్సీ కవిత**

**5గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలంటూ ఏపీ సీఎంకు లేఖ**



**కొత్తగూడెం/హైదరాబాద్, జూలై 10:** రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో తెలంగాణ జాగృతి చేపట్టిన ఉద్యమాలకు రేవంత్ సర్కార్ దిగొచ్చిందని జాగృతి అధ్యక్షు రాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదం తెలపడం తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీసీ సమాజం సాధించిన ఓ ప్రకటనలో వెల్లడించారు. కాగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత కనీసం జై తెలంగాణ అనని వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని కవిత ధ్వజమెత్తారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ.. కాంగ్రెస్ పాలనలో ఆగమైపోతోందన్నారు. కొత్తగూడెంలో గురువారం తెలంగాణ జాగృతి జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కవిత మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి వాస్తు భయంతో సచివాలయానికి రావడం లేదన్నారు. సీఎం విసిరే సవాళ్లను తాము స్వీకరించగానే తోక ముడుస్తారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను పట్టించుకోవడం లేదని, ప్రైవేటీకరించాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కాగా, భద్రాచలం పట్టణాన్ని అనుకొని ఉన్న 5 పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ ఏపీ సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. 2014లో ఏకపక్షంగా విలీనం చేసుకోవడంతో యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏపీలో ఉన్న భద్రాచలం ఆలయ భూములు కబ్జాకు గురవుతున్నాయని పేర్కొన్నారు.

# వైభవంగా సాగిన సాయిబాబా సత్య వ్రతం



**తొలి సమయం పెబ్బేర్**
గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పెబ్బేరు మండల కేంద్రాలలో శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయి ఆలయాలలో సాయి సేవాసమితి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు సాయి మందిరంలో సాయిబాబా రంగురంగుల పూలతో ఆకర్షణగా అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం కాకడ హారతి, అభిషేకం, గణపతి హోమంతో ప్రారంభమై సామూహిక సాయి సత్య వ్రతం మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయంలో సాయి మధ్యాహ్ననికి మహా మంగళహారతి తో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు అనంతరం సాయి పల్లకి సేవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. షిరిడి సాయి సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయాలలో భజన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో భజనలు, భక్తీ కీర్తనలతో ఆలయాలు మారుమ్రోగాయి. శేజా హారతి, పల్లకీ సేవాలతో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా సమితి సభ్యులు ధరూర్ శీను, హనుమంతు రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు, వెంకట్రాంరెడ్డి, శ్రీధర్ గుప్తా, కిషోర్, విజయ్ కుమార్, రామకృష్ణ, రమేష్, విష్ణు, సి రమేష్, శ్రీనాథ్ బి వెంకటేశ్వర రెడ్డి, ప్రేమ్ కుమార్, శ్రీరాములు శేఖరు, తిరుపతి రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురువు మన జీవితాలకు మార్గదర్శకులు

## మానుకోట జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు



**తొలి సమయం మహబూబాబాద్ జులై 10:** మానుకోట జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో, ఈరోజు గురు పౌర్ణమిని పురస్కరించుకొని, యోగా గురువు సూర్య ప్రకాష్ లోయ మరియు కరాటే గురువు రాంబాబు నాయక్ లను, భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు ఈరోజు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా అధ్యక్షులు వల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గురువు మన జీవితానికి మార్గదర్శకుడని జ్ఞానాన్ని ప్రసాదించే దేవుడని అన్నారు. మనకు జ్ఞానం విలువలు సిద్ధాంతాలను నేర్పేది గురువులే అన్నారు. పాఠాలు నేర్పే వారే కాదు, జీవితాన్ని నేర్పే వారు కూడా గురువులే అన్నారు. అందుకే మన పెద్దలు గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః అని అన్నారు. ఈ పవిత్రమైన దినాన్ని గురువులకు కృతజ్ఞత తెలిపే రోజుగా జరుపుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిలిం సెన్సార్ ప్యానెల్ బోర్డు మెంబర్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, పార్లమెంట్ కో కన్వీనర్ సింగారం సతీష్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఓర్సు పద్మ, నాయకులు పల్లె సందీప్, సరోజిని, సరిత,యనమల సందీప్, శ్యామ్, భరత్, కురవి మండల అధ్యక్షులు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీల క్లస్టర్ల సన్నాహక సమావేశం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి సమయం పెద్ద వంగర జులై 10**
పెద్ద వంగర మండలంలో ఈరోజు ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్లప్రజలు మోసపోయారు!తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిల్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం "రైతు భరోసా" నిధులు విడుదల చేసిందన్నారు.. .కాంగ్రెస్ ప్రభు త్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు. కసిఆర్ దూరదృష్టితో రైతులు సుభిక్షంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే..!!పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి..!!నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు .ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 80% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ %డ% సోషల్ మీడియా నాయకుల సమావేశం ఏర్పాటు చేసి అందరూ కలసి గట్టిగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను తిప్పి కొట్టే విధంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా నాయకులు, మండల గ్రామ ముఖ్య నాయకులు, యూత్ అండ్ సోషల్ మీడియా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో రైతులకు ఎంతో మేలు

### వ్యవసాయ శాఖ అధికారి వేణుగోపాల్ - రైతులతో నానో యూరియా పై అవగాహనా కార్యక్రమం

**తొలిసమయం గంగారం జూలై 10**
నానో యూరియా తో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని గంగారం మండల వ్యవసాయ శాఖ అధికారి వేణు యాదవ్ అన్నారు.గంగారం మండల వ్యవసాయ శాఖ అధికారి వేణు యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రైతులతో నానో యూరియా పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వేణు యాదవ్ మాట్లాడుతూ...ఒక యూరియా బస్తాలో ఉండే నత్రజని ఒక చిన్న నానో యూరియా డబ్బాలోనే ఉంటుంది. తక్కువ మోతాదులో ఎక్కువ ప్రభావాన్ని చూపే నానో యూరియా, ప్రస్తుతం దేశంలో నెలకొన్న యూరియా కొరత సమయంలో రైతులకు గొప్ప ప్రత్యా మ్నాయంగా నిలుస్తోంది అని నానో యూరియా వినియోగంతోపంటలపై తగిన దశలో, తగిన మోతాదులో పిచికారీ చేస్తేనత్రజని నష్టం లేకుండా మొక్కలు పూర్తిగా శోషించగలు గుతాయి అలా చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చు అని అలాగే, ఈ ఎరువుల వాడకం వల్ల భూమికి హాని తక్కువ,గాలి, వాతావరణం కలుషితం అయ్యే అవకాశం లేదని పర్యావరణ పరిరక్షణ కోణంలోనూ ఇది కీలకంగా మారుతుందని రైతులు నానో యూరియాను



సమర్థవంతంగా విని యోగించి, సాగులో నూతన ప్రయోగాల వైపు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు సీనియర్ బీఆర్ఎస్ నేత మహమ్మద్ జహీర్ కన్నుమూత



**తొలి సమయం వరంగల్ జూలై 10** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 22వ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని అనుసరించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ జహీర్ గారు ఈరోజు గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందడం బాధాకరమైన విషయం.మహమ్మద్ జహీర్ గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం, ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం సభ్యులు, కార్యకర్తలు పాల్గొని జహీర్ గారికి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఘనంగా గురువందన ఛాత్రాభి వందన కార్యక్రమం

### భరత్ వికాస్ పరిషత్



**తొలి సమయం, మహబూబాబాద్ జులై 10:**
భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సూపర్ బజార్ మానుకోట లో ఆషాడ మాసం శుద్ధ పౌర్ణమి వ్యాసం మహర్షి జయంతి సందర్భంగా గురువందన చాత్రాభినందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులందరినీ సన్మానించి విద్యార్థులను అభినందించడం జరిగింది. అధ్యక్షులు కే నాగరాజు కార్యదర్శి రామకృష్ణ కోశాధికారి జయప్రకాశ్ లోయ మరియు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్ ప్రభాకర్ రెడ్డి సౌత్ రీజినల్ సంస్కార్ కన్వీనర్,, తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షులు వివి నాగేందర్, ఆవుల శ్రీనివాస్ రేణిగుంట్ల గణేష్ కృష్ణ లెనిన్ బాబు పున్నమి చంద్ మల్పాని పాల్గొన్నారు. విద్యార్థులలో దేశభక్తి జాతీయత మానవ విలువలను పెంపొందించడం కోసం భారత్ వికాస్ పరిషత్ పనిచేస్తుంది. విద్యార్థులను సక్రమమైన మార్గంలో తీర్చిదిద్ది ఉన్నత పౌరులుగా చేయడమే ఉపాధ్యాయుల ఆశయమని ముఖ్య అతిథి తెలియజేశారు.

# ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి

## సన్మానించిన ఎస్ఐ యుగంధర్ రెడ్డి



**పెబ్బేరు జులై10 ( తొలి సమయం)**
పెబ్బేరులోనీ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జయరాములు ఇటీవలే ఎస్ఐగా పదోన్నతి పొంది నారాయణపేట జిల్లాకు బదిలీ అయ్యారు.పెబ్బేరు పోలీస్ స్టేషన్లో రిలీవ్ అయిన సందర్భంగా ఎస్ఐ యుగంధర్ రెడ్డి వారి సిబ్బంది జయరాములును సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ...కొన్నేళ్లుగా పెబ్బేరు పోలీస్ స్టేషన్లో ఎలాంటి మచ్చ లేకుండా పనిచేశారని కొనియాడారు. పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా చూడాలని, సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ అన్నారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతిష్ఠాత్మక ఉత్కృష్ట్ సేవా పతకం వరంగల్‌కి గౌరవం

**తొలి సమయం వరంగల్ జూలై 10**



వరంగల్ జిల్లా ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ మహమ్మద్ షుఖూర్ సీఐ,తన అత్యుత్తమ సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన ఉత్కృష్ట్ సేవా పతకం కి ఎంపికయ్యారు.(Utkrisht Seva Medal).పౌరుల సురక్షణ, నిబంధనల అమలు, సామాజిక శాంతి స్థాపనలో ఆయన చేసిన కృషి కేంద్ర ప్రభుత్వ దృష్టికి వెళ్లి ఈ గుర్తింపు లభించింది. జిల్లా పోలీసు శాఖకు ఇది ఒక గర్వకారణంగా నిలిచింది.

# భద్రకాళి అమ్మావారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ జూలై 10** శ్రీ భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నేడు అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ వరంగల్ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి కొండా సురేఖకి ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూజించిన మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు

# బొజ్యానాయక్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద - ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు**

**ప్రభుత్వ ఎంపీపీ పాఠశాలను పునః ప్రారంభించిన కలెక్టర్**



**తొలి సమయం వరంగల్ జూలై 10**

భోజ్యనాయక్ తండ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.గురువారం నర్సంపేట మండలంలోని బోజ్య నాయక్ తండాలో గతంలో కొన్ని కారణాలవల్ల మూసివేయబడినప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలను కలెక్టర్ పునః . భోజన నాయక్ తండాలో పాఠశాల పునః ప్రారంభానికి కృషి చేసిన బొజ్య నాయక్ తండా వారియర్స్ యువకులు, తండావాసులకు పాఠశాలలో స్వచ్ఛందంగా తరగతులు నిర్వహిస్తున్న యువకులకు కలెక్టర్ అభినందించారు. బోజ్యానా యక్ తండలో నూతన ప్రభుత్వ పాఠశాల గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించగా గురువారం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, మెరుగైన విద్యనందిం చడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులకు లక్ష్యంతో చదివి భవిష్యత్తులో రాణించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని ఉద్దేశంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నదని, నూతన భవనం నిర్మాణం కోసం చర్యలు తీసుంటామని కలెక్టర్ అన్నారు."విద్య అనేది ప్రతి పిల్లవాడికి చేరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ,గ్రామాల అభివృద్ధికి బడి వెలుగు మార్గమని వి పల్లి, మరియాపురం గ్రామాలతో పోటీపడి బొజ్జ నాయక్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, అందుకు కావలసిన ప్రణాళికలు రచించినచో ప్రభుత్వం పరంగా సహకారం అందిస్తామన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారికి గణిత శాస్త్రం, ఆంగ్లంలో పలు ప్రశ్నలు వేసి జవాబు రాబట్టారు. విద్యార్థులు ఇష్టపూర్వకంగా చదివి భావి భారత పౌరులుగా కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు`లెక్టర్విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పలకలు పెన్నులు నోట్ బుక్స్ పెన్సిల్స్ లు దాత కలసి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎంఈఓ సారయ్య, తహ సిల్దార్ రవిచంద్ర రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, వారియర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నియామకపత్రాన్ని అందుకుంటున్న మున్నూరుకాపు

# వరంగల్ జిల్లా అధ్యక్షుడు ముష్కమల్ల సుధాకర్

**తొలి సమయం వరంగల్ జూలై 10**

మున్నూరుకాపు సంఘం బలోపేతానికి కృషి నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా అధ్యక్షుడు ముష్కమల్ల సుధాకర్ వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నూతనంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన ముష్కమల్ల సుధాకర్ పటేల్ అన్నారు.గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సంఘం బలోపేతానికి వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల్లో మున్నూరుకాపు సంఘం ఎన్నికలు నిర్వహించి అందరిని ఏకతాటిపైకి తీసుకొస్తానన్నారు. మున్నూరుకాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ సుమారు 11 సంవత్సరాల తర్వాత వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ముష్కమల్ల సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తనను ఎన్నుకున్నందుకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ పటేల్, మంత్రి కొండా సురేఖకు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ పటేల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. వరంగల్‌లో కమ్యూనిటీ హాల్‌కు ఎకరం స్థలం ఇచ్చి కట్టించడానికి కృషి చేస్తానన్నారు. త్వరలో మంత్రి సురేఖను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, రాష్ట్ర



కార్యదర్శి బండి రమేశ్, వలిశెట్టి సుధాకర్, కంచి మనోహర్, బొరిగం భాస్కర్, దొరం ఆనంద్, వానం శ్యామ్, ముష్కమల్ల దేవేందర్, చెర్కులపల్లి సతీష్, గొట్టే వెంకన్న,తోట తిరుమల్, కోల కృష్ణ, గోపు రఘుపతి, మరియు మున్నూరు కాపు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా

# అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలి

**,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు**



**తొలి సమయం వరంగల్ జూలై 10**

గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అన్ని మండలాల ప్రత్యేక అధికారులు,తహసీల్దార్లు, ఎంపీడీఓలు,ఎంపీఓలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల, రేషన్ కార్డుల వేరిఫికేషన్,భూ భారతి దరఖాస్తుల పరిష్కరణ, వన మహోత్సవంలో నాటే మొక్కల ప్రగతి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లావ్యాప్తంగా 8750 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,4806 గ్రౌండింగ్ అయి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, మిగిలిన ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వారం లోగా నిర్మాణ పనుల గ్రౌండింగ్ చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహిం చాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజ రులో ప్రధానమంత్రి అవాస యోజన గ్రామీన్ (పీఎంఏవైజి) పథకం క్రింద గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన ఇండ్ల వివరాలు పంచాయతీ సెక్రెటరీ లు సర్వే చేసి వెంటనే పీఎంఏవైజి ఆప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలని కోరారు.ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు, తెలియజే యాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు.ఒక్కో మునిసిపల్, మండలాల వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు.లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి,లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి,వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు.ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని,నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు.నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గ పోసి,ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.ప్రజాపాలన దరఖాస్తుల రేషన్ కార్డుల జారీ వేరిఫికేషన్ పై మునిసిపల్, మండలాల వారిగా. కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లావ్యాప్తంగా 58,841 దరకాస్తులలో 41,836 దరకాస్తులు వేరిఫికేషన్, పూర్తయిందని ,ఎట్టిపరి స్థితుల్లోనూ ఈ నెల 13 నాటికి వేరిఫికేషన్ వంద శాతం పూర్తి కావాలని ఆదేశించారు.మీ సేవలో రేషన్ కార్డుల కొరకు జిల్లాలో 17866 దరకాస్తులు రాగా 7331 మంజూరు చేయడం జరిగిందని, మిగిలినవి వెంటనే వేరిఫికేషన్ చేయాలని సూచించారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 31 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక ప్రకారం అనువైన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు.మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు .ప్రణాళిక లను సిద్ధం చేసుకొని మన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో సెంట్రల్ మీడియన్ లలో పెద్దఎత్తున ప్లాంటేషన్ కు చర్యలు తీసుకోవాలని సూచించారు.భూ భారతి లో జిల్లావ్యాప్తంగా 50 850 వేల దరకాస్తులు రాగా అందులో 10 వేల 7 దరకాస్తులు మాత్రమే ఆర్ ఓ ఎఫ్ ఆర్ ప్రకారం చేయడం జరుగుతున్నదని,మిగిలిన దరకాస్తులలో 47843 సాడబైనమా,ఇతర సమస్యలకు సంబంధించినవి ఉన్నాయని అన్నారు.ఆర్ ఓ ఆర్ పరిధిలో ఉన్న పదివేల దరఖాస్తులను ఆగస్టులో 15లోగా వేరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు.సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు ఫాగింగ్,పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉంచుకొని ఎక్కడైతే నీరు నిల్వ ఉండి దోమలు వ్యాపిస్తాయో అక్కడ ఆయిల్ బాల్స్ ఉపయోగించాలన్నారు. గ్రామాలలో ప్రతి ఫ్రై డే ను డ్రై డే గా తూచా తప్పకుండా సమీక్ష సమావేశంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి,ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి,జడ్పీ సీఈఓ రామిరెడ్డి,డిఆర్డీఓ కౌసల్యాదేవి,గృహ నిర్మాణ శాఖ పిడి గణపతి,డిపిఓ కల్పన,రెవిన్యూ డివిజనల్ అధికారులు సత్యపాల్ రెడ్డి, రమాదేవి,మండల ప్రత్యేక అధికారులు,జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు,బల్దియా ఉప కమిషనర్, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు,ఎంపిఓ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం జిల్లా పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు



**తొలి సమయం వరంగల్ జూలై 10**

ఈ సమావేశంలో ప్రధానంగా వృత్తిదారులకు మద్దతుగా రూపొందించిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అమలు,దాని క్రింద లబ్ధిదారులకు శిక్షణ,ఆర్థిక సహాయం,టూల్ కిట్ల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష జరిగింది. వృత్తిపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తూ వారిని ఆర్థికంగా స్థిరపడేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 1922 దరఖాస్తులు రాగా 257 మంజూరు చేయడం జరిగిందని, అందులో 182 దరఖాస్తులను బ్యాంకు లకు పంపించగా 78 మందికి మొత్తం 76 లక్షల 50 వేల రూపాయలను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన లబ్ధిదారులు యూనిట్ల ఏర్పాట్లు చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.టీజీఐపాస్ (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్) క్రింద పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు,పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి, జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పే అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లాలో ఉద్యోగావకాశాలు పెరగాలంటే పరిశ్రమల అభివృద్ధి తప్పనిసరని, టీజీఐపాస్ ద్వారా పెట్టుబడిదారులకు ప్రోత్సాహం అందిస్తూ,వారి అవసరాలకు అనుగుణంగా అనుమతులు వేగవంతంగా మంజూరు చేయాలని అన్నారు.జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమీక్షలో భాగంగా %ఐస్త్ర అజూఖంం% లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 11 పరిశ్రమలకు 31 దరకాస్తులు రాగా, 20 అనుమతులు మంజూరు చేయగా మిగతావి పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.టీ ప్రైడ్( %ు- ్రా=×ణజు%) పథకం లో దరఖాస్తు చేసుకున్న ఎస్సీ ఎస్టీ యూనిట్లగాను 19 యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ అధికారి రమేష్,జెడ్పి సీఈఓ రాంరెడ్డి,డి ఆర్ డి ఓ కౌసల్య దేవి,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత,బల్దియా డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి ,లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు,సంబంధిత కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ - 2026 ప్రకటన భారత ప్రభుత్వం మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ హజ్ కమిటీ ఆఫ్ ఇండియా

**తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా తో కలిసిన వరంగల్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు సర్వర్ మోహియొద్దీన్ ఘాజీ**



**తొలి సమయం వరంగల్ జూలై 10**

హజ్ 2026 యాత్ర కోసం దరఖాస్తుల ఆహ్వానంహజ్ కమిటీ ఆఫ్ ఇండియా 2026 సంవత్సరానికి హజ్ యాత్రకు వెళ్లదలచిన భక్తుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. దరఖాస్తు ఫారాలు 2025 జూలై 07 నుండి 2025 జూలై 31 (రాత్రి 11:59 వరకు) అందుబాటులో ఉంటాయి.దరఖాస్తు లింక్: %https://hajcommittee.gov.in??% మొబైల్ యాప్: HAJ SUVIDHA (Android & iPhone)%దరఖాస్తు ముందు ముఖ్య సూచనలు:ఇంటర్నేషనల్ పాస్‌పోర్ట్ (Machine-readable) తప్పనిసరిగా 31-12-2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉండాలి.మరణం లేదా అత్యవసర వైద్య కారణాల తప్ప రద్దు చేసిన యాత్రలపై పంజాలు విధించబడతాయి.కాబట్టి పూర్తి సిద్ధతతోనే దరఖాస్తు చేయండి.(చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ - షనవాస్ సీ.)వరంగల్ జిల్లా హజ్ 2026 దరఖాస్తుదారులకు ముఖ్య సమాచారంసర్వర్ మోహిఉద్దీన్ ఘాజివరంగల్ జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులుతెలియజేస్తున్నారు. దరఖాస్తు సమయంలో అవసరమైన డాక్యుమెంట్లు:1?? పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటో (సిల్వర్ బ్యాక్‌గ్రౌండ్, మహిళలకు చెవులు కనిపించేలా)2?? 31-12-2026 వరకు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్3?? పాన్ కార్డు (కవర్హెడ్‌కు మాత్రమే)4?? ఆధార్ కార్డు5?? బ్యాంక్ క్యాన్సిల్ చెకు లేదా పాస్‌బుక్ ముందుపుట ఫొటోకాపీ (కవర్హెడ్‌కు మాత్రమే)ఇతర అవసరమైన వివరాలు: మొబైల్ నంబర్ విద్యార్హత ఇమెయిల్ ఐడి రక్తగ్రూప్వృత్తి నామినీ పేరు, చిరునామా, ఫోన్ నంబర్ నామినీతో సంబంధంహజ్ కమిటీ అధికారిక వెబ్‌సైట్: www.hajcommittee.gov.in మరిన్ని వివరాల కొరకు సంప్రదించండి:జనాబ్ సర్వర్ మోహియుద్దీన్ ఘాజి మొబైల్ నెంబర్ 970 444 9236, 022-22107070

## కాజీపేట ఆర్‌ఓబి పనులను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**నిర్మాణ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్**



**తొలి సమయం వరంగల్ జూలై 10**
హనుమకొండ కాజీపేట ఆర్‌ఓబి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం కాజిపేట ఫాతిమా నగర్ సమీపంలో కొనసాగుతున్న ఆర్‌ఓబి నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఇప్పటివరకు పూర్తయిన ఆర్‌ఓబి నిర్మాణ పనులను, ఇంకా పూర్తి చేయాల్సిన పనులను గురించి ఆర్ అండ్ బి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 72 మీటర్ల బోస్ట్రింగ్ గడ్డర్స్ ఒకవైపు పూర్తయిందని, మరొకవైపు పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ సురేష్ బాబు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆర్‌ఓబి పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ఆర్‌ఓబి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్,కాజీపేట తహసీల్దార్ భావు సింగ్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హనుమకొండ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గౌస్ హైదర్



**తొలి సమయం వరంగల్ జూలై 10**
హనుమకొండ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె.వి. గౌస్ హైదర్ ఈరోజు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ %-% 1ను సందర్శించారు. పాఠశాల కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి, అక్కడి వసతి, భోజన వసతులు, విద్యా ప్రమాణాలపై సమగ్ర సమాచారం సేకరించారు.ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ అధికారి మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం,శుభ్రత, విద్యా శిక్షణ మొదలైన విషయాలలో ఎలాంటి అప్రమత్తత ఉండకూడదని స్పష్టం చేశారు. పాఠశాల డైనింగ్ హాల్, పారిశుధ్య నిర్వహణ,సిబ్బంది పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.పరిశీలన అనంతరం,విద్యార్థుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని అన్ని మౌలిక వసతులు మెరుగుపరిచేలా చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అంతేకాక, విద్యా నాణ్యతను మెరుగుపరిచేందుకు విద్యార్థులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని సూచించారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 10**
కొత్తగూడెం కూలిలైన్ ప్రభుత్వ పాఠశాల ఎస్.ఎస్.సి బ్యాచ్ 1987-88లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పి.ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుక న్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించిచారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎస్టీవి రామానుజా చార్యులు, పి ఉషారాణి, సంధ్యారాణి, పూర్వ ఎస్ఏ సుధావల్లి (హిందీ)లను సత్కరించి సన్మానం చేశారు. అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. 37 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం ఉందని సన్మానం పొందిన ఉపాధ్యయులు ఆనందం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాగితపు విజయ్ కుమార్, విజయగిరి రాంబాబు, మసూద్, కాల్వ శ్రీను, శివరాములు, షఫీవుర్ రహమాన్, మోతకూరి వెంకటేశ్వర్లు, గోపికృష్ణ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మధురబస్తీ కృష్ణవేణి ఇంట ఆషాడం వేడుక



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 10**
కొత్తగూడెం మధురబస్తీ కృష్ణవేణి ఇంట్లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆషాడమాస గోరింటాకు వేడుక పండగ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మాట్లాడుతు మాట్లాడుతూ పురాణాల్లోనూ గోరింటాకు ప్రత్యేక స్థానం ఉందని, ఏళ్ల నుండి వస్తున్న సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నామని ఆధునిక ప్రపంచంలో కూడ మహిళలు సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్లో పాటించడంలో అర్థం ఉందని గోరింటాకు పండగ. తెలుగు లోగిళ్ళలో పండగ అయినా, పబ్బమైనా, అమ్మాయిల చేతులు, కాళ్లు గోరింటాకుతో మెరిసిపోతుంటాయన్నారు. ఇక ఆషాడ మాసంలో గోరింటాకును నూరి, చేతులకు పెట్టుకుంటే, శరీరానికి కూడా ఎంతో మంచిదని చెప్తూ ఉంటారని, గోరింటలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉన్నాయని పరిశోధనలో కూడా రుజువైందన్నారు. శరీరంలో వేడి ఎక్కువగా ఉండి, బయటి వాతావరణం చల్లగా ఉండటంతో మనుషుల్లో టెంపరేచర్ తగ్గి, జ్వరాలు, అనారోగ్య సమస్యలు, ఎక్కువగా వస్తూ ఉంటాయని, గోరింటాకులోని ప్రత్యేక గుణం వల్ల, శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. అందుకే ఆషాడంలో గోరింటాకు అర చేతిలో, పాదాలకు పెట్టుకుంటారు. అందుకే ఈ కాలంలో గోరింటాకు తప్పక పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోట దేవిప్రసన్న, హైమావతి, రమాదేవి, విద్య, కృష్ణవేణి, అరుణ, విజయలక్ష్మి, భవాని, నిర్మలా భాయ్, ఇంద్రా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి సమయం పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించండి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ**

**మహబూబాబాద్, జులై.10**
గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలో రెవిన్యూ మరియు పోలీసు అధికారులతో పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలనే ప్రధాన ఏజెండాగా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించాలంటే జైల్లో ఉన్న ఖైదీలను కోర్టులో సకాలంలో హాజరు పరచాలని, పెండింగ్ వారెంట్లు త్వరగా క్లియర్ చేయాలని, సాక్షులను సరైన సమయంలో హాజరు పరచాలని, విచారణ అధికారులు తమ తమ విచారణలను త్వరగా ముగించి కోర్టుకు సహకరించాలని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరవపల్లి కృష్ణ తేజ్, తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి దీరజ్ కుమార్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, తొర్రూరు డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, కృష్ణకిషోర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఎక్సైజ్ ఉన్నతాధికారులు పాల్గొన్నరు



# జాతీయ మత్స్య కృషి వలూల దినోత్సవ శుభాకాంక్షలు

**జిల్లా మత్స్య శాఖ అధికారి వీరన్న**



**మహబూబాబాద్, జులై.10**
గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో జరిగిన జాతీయ మత్స్య కృషి వలులా దినోత్సవం సందర్భంగా జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్య శాఖ అధికారి వీరన్న జిల్లాలోని 18 మండలాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు మరియు మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సోదరీమణులకు జాతీయ మత్స్య రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా చెరువులు నిండుకుండలా ఉండి చెరువులలో చేపల అభివృద్ధి రోజురోజుకు పెరుగుతూ ఈరోజు మత్స్యకారులు ఆర్థిక బాటలో నడవడం ప్రారంభమైనదని, 202 మత్స్య పరిశ్రమకు సహకార సంఘాలు ఉన్నప్పటికీ వాటి విస్తీర్ణం బట్టి చెరువులలో చేపల పెంపకం సజావుగా సాగుతూ వస్తున్నదని మత్స్యకారులు చెరువులలో చేపలు వదలడమే కాదు వాటిని పెంపకంలో కూడా మెలుకువలు తెలుసుకొని మత్స్య సంపద జిల్లాలో పెంచవలసిందిగా జిల్లా మత్స్యశాఖ అధికారి భానొత్ వీరన్న కోరారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గత సంవత్సరం అకాల వర్షంతో జిల్లాలోని 43 చెరువులు కుంటలు తెగిపోయి తీవ్రమైన బాధలో ఉన్నటువంటి సొసైటీలకు తెలంగాణ ప్రభుత్వము ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వారు కోరారు జిల్లాలో అకాల వర్షం కురవడం వలన మత్స్యకారుల యొక్క పనిముట్లు అన్నీ కూడా వరదలు కొట్టుకుపోయి ఈరోజు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఆర్థిక సాయం ప్రకటించాలని వారు కోరారు మత్స్యకారుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా పథకాలను ప్రవేశపెట్టి వారికి సాయపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వము మత్స్యకారుల కొరకు వాహనాలు చేపల వంటకాల కొరకు క్యాంటీన్లు ఫిష్ ట్రావెల్స్ నూతన చెరువుల పునరుద్ధరణ తదితర పథకాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణలో ప్రవేశపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని మత్స్య మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు పెద్ది సైదులు ముదిరాజ్, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య, మహబూబాబాద్ కేంద్రం లోని మత్స్య పారిశ్రమకు సహకార సంఘ ప్రధాన కార్యదర్శి పిల్లి దశరథం, %ణఖీజూ% ప్రమోటార్ లింగాల పిచ్చయ్య ముదిరాజ్, రాజోలు సొసైటీ అధ్యక్షులు బసనబోయిన వెంకన్న ముదిరాజ్, %ణఖీజూ% ప్రమోటార్ చిన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్ ఉప్పరగూడెం సొసైటీ అధ్యక్షులు చేన్నబోయిన ఉపేందర్ ముదిరాజ్ పిల్లి వెంకటస్వామి మత్స్య శాఖ అధికారులు యాకుబ్ గారు విష్ణు గారు సురేష్ గారు వేణు గారు రాజు గారు తదితరులు మత్స్యకారులు పాల్గొన్నరు

# సాయి ఎక్సలెంట్ స్కూల్ లో ఘనంగా నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకలు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు జూలై 10**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం జూలూరుపాడు గ్రామం నందు సాయి ఎక్సలెంట్ స్కూల్ స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా పూలమాలతో సత్కరించి బహుమతులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ రోజుల్లో సమాజములో వస్తున్న మార్పుల కారణంగా విద్యావ్యవస్థ మసకబారిపోతుంది. గురువుల మీద దాడి చేయటం గురువులను చులకనగా చూడటం న్యూస్ లో చూస్తూ ఉన్నాము ఇలాంటి దినాల్లో పిల్లలు గురువులను గౌరవించి వారిని పూజించి గురువులను గౌరవ మర్యాదలతో చూసుకునే సాంప్రదాయాన్ని పిల్లలకు టీచర్స్ మరియు మేనేజ్మెంట్ నేర్పుతూ పిల్లలను సన్మార్గంలో సమాజానికి ఉపయోగపడే మంచి క్రమశిక్షణ విద్యాబుద్ధులు నేర్పటంలో సహకరించిన ప్రతి ఒక్క స్టాప్ నంబర్ కి టీచర్స్ కు కరస్పాండెంట్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శివ కుమారి, ఉపాధ్యాయులు అశోక్, సత్యవతి, నరసింహారావు, నబీన, అనిత, నవ్య, సరిత, నాగలక్ష్మి, దుర్గ భవాని, సరిత, ప్రశాంతి, వీణ, రమేష్, విజయ, ఉదయభాను, అరుణ, నందిని, విద్య, కళ్యాణి, స్నేహ, పావని, రుచిత, శిరీష, రమ్య తదితరులు పాల్గొన్నారు.




TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# తండ్రి రుణం తీర్చుకున్న తనయురాలు

## - తలకొరివి పెట్టిన కూతురు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం జూలై 10**

సుజాతనగర్ మండల కేంద్రంలోని వేపలగడ్డ గ్రామని చెందిన ఉడుముల దినేష్ రెడ్డి మరణించగా తన కూతురుచిన్న వయస్సులోనే కన్నతండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకుంది వివరాల్లోకి వెళితే సుజాత నగర్ మండలం వేపలగడ్డ గ్రామానికి చెందిన ఉడుముల దినేష్ రెడ్డి అనారోగ్యంతో బాధపడు తున్నడు గురువారం నాడు తీవ్రమైన కడుపు నొప్పితో మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు.కొడుకులు లేకపోవడంతో పెద్దకూతురు తండ్రికి తలకొరివి పెట్టింది. దుఖాన్ని దిగమింగుకుని చిన్న వయస్సులోనే తండ్రికి అంత్యక్రియలు చేసి చూసి నీకు ఎంత కష్టం వచ్చిందో అని మృతుడు తల్లి రోధించింది. కుటుంబంలో గత పది సంవత్సరాలు కాలంలో భర్త చిన్న కుమారుడని ఇప్పుడు పెద్ద కుమారుడిని కోల్పోయారు ఇప్పుడు ఆ కుటుంబంలో మగదిక్కు లేకుండా పోయింది గత కొన్ని సంవత్సరాల క్రింద చిన్న కుమారుడు చనిపోతే ఆ పిల్లలని వీళ్లే సాధు జీవనం సాగిస్తూ ఇద్దరమ్మాయిలను చదివి స్తున్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోపో వడంతో ఇద్దరు ఆడపిల్లలతో జీవనం సాగించేది ఎలా అని భార్య పడిన బాధను చూసి స్థానికులు కంటతడి పెట్టుకున్నారు.

# మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి

# రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు

**పార్టీ కార్యాలయం బాలసముద్రం,హనుమకొండ శాసనమండలి ప్రతిపక్ష నేత,**

**ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి**

**తొలి సమయం వరంగల్ జూలై 10**

"రాజకీయాల్లో అనేకమంది ముఖ్యమంత్రులను చూశాం. కానీ ఈ సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే మూడు విషయాలు గుర్తు వస్తాయి %-% మాట మార్చడం, మడమ తిప్పడం, ఏమార్చడం. ఇవే ఆయన నీతి, రీతి అయిపోయాయి" అని వ్యాఖ్యానించారు. అతను మరింతగా వ్యాఖ్యిస్తూ :రాష్ట్ర గౌరవాన్ని పెంచాలనే ప్రజల ఆశయాలను అవమానించే విధంగా సీఎం వ్యవహరిస్తున్నారు .అధికారం కోసం పార్టీ మారి సీఎం అయి, ఇప్పుడు ప్రజల సమస్యలపై నోరుమూసి ఉన్నారు.అసెంబ్లీ సమావేశాలు ఏడాదికి కనీసం 100 రోజులు నిర్వహించాలని డిమాండ్ చేశారు."తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ పాత్రను కోమటి రెడ్డి వక్రీకరించడం అన్యాయమని, కేసీఆర్ లేకపోతే ఈ రాష్ట్రం సాధ్యం కాలేదని" స్పష్టం చేశారు.సీఎం ఢిల్లీ ప్రదర్శనలతో తెలంగాణ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతున్నారనిఆరోపించారు. మంత్రివర్గ విస్తరణ ఆలస్యం, ఢిల్లీ పర్యటనలు.యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశు ద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది.2 లక్షల ఉద్యోగాల క్యాలెండర్ ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.బీసీలకు ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.బీసీ బిల్లుపై ఢిల్లీకి వెళ్లి మాట్లాడటంలేదని మండిపడ్డారు."20 నెలలు గడుస్తున్నా, బీసీలకు 42% రిజర్వేషన్ అమలవే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టంగా చెప్పారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గారు, మాజీ చైర్మన్లు మర్రి యాదవ్ రెడ్డి, సదానందం, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, నాయకులు నయీముద్దీన్, రామ్మూర్తి, వెంకన్న, బైరపాక ప్రశాంత్, వీర స్వామి, అనిల్, వినీల్ రావు, స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు.




# ఆరె కటిక గురువు శ్రీ ధర్మ వ్యాదుడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి

# ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తొలి సమయం వరంగల్ జూలై 10**

ఆరెకటికల అభివృద్ధికి కృషి చేస్తామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. అలంకార్ జంక్షన్ 11వ డివిజన్ లో ఆరె కటిక గురువు శ్రీ శ్రీ శ్రీ ధర్మ వ్యాదుడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ .ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చునిఅన్నారు. ఆరెకటికలు ఐకమత్యంగా ఉండి వారి సంఘం బలోపేతానికి కృషి చేయాల న్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఆరెకటికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఆరె సంఘం సమస్యల పరిష్కారానికికృషి చేస్తానని ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి ,సురేందర్, మాజీ కార్పొరేటర్ మిరియాల్కర్ దేవేందర్, విష్ణువర్ధన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరెకటిక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా ఆలయ దర్శనాలు చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**తొలి సమయం వరంగల్ జూలై 10**

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వంచనగిరిలోని కోట గండి మైసమ్మ తల్లి దేవస్థానం మరియు కొండగిరి సాయినాధుని ఆలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, భక్తిశ్రద్ధలతో హారతులు ఇచ్చి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు .ఆలయ దర్శనానంతరం మీడియాతో మాట్లా డుతూ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి "రాష్ట్ర ప్రజలందరూ ,సుఖసంతోషాలతో ,ఆయురా రోగ్యాలతో జీవించాలని కోరుకుం టున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను"అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండా మురళి తో పాటు స్థానిక ప్రజలు, భక్తులు,అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# జంగా రాఘవరెడ్డికి శుభాకాంక్షలు తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఏడాది పూర్తి



**తొలి సమయం వరంగల్ జూలై 10**

హనుమకొండ, కాజీపేటతెలంగాణ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా జంగా రాఘవరెడ్డి విజయవంతంగా ఒక సంవత్సరాన్ని పూర్తి చేసిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సందర్భంగా 47వ డివిజన్ కాంటెస్టింగ్ కార్పొరేటర్ మీ సందెల విజయ్ కుమార్ మాట్లాడుతూ "అనునిత్యం ప్రజల శ్రేయస్సు కోరే వ్యక్తిగా,రైతులకు 'నేనున్నా' అని ముందుండి సేవ చేసే వ్యక్తిగా,కార్యకర్తల కోసం ఎలాంటి కష్టమైనా ఎదుర్కొని నిలబడే నాయకుడిగామా గురువు జంగా రాఘవరెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఇలాంటి నాయకుడు చైర్మన్‌గా కొనసాగటం గర్వకారణం" అని పేర్కొన్నారు.రైతాంగ అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ అభివృద్ధి బాటలో ముందుకు సాగిందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సూర్యాపేట నుండి మహబూబాబాద్ వరకు వయా దాట్ల బస్సు సౌకర్యం కలదు

**దంతాలపల్లి తొలి సమయం జులై 10:**




సూర్యాపేట డిపో నుండి వయా దాట్ల నరసింహులపేట గుండా మహబూబాబాద్ వరకు బస్సు సౌకర్యం కలదని ప్రజలందరూ గమనిం చగలరు1) ఉదయం 7:00 గంటలకు సూర్యాపేట నుండి బయలుదేరి 10 గంటల వరకు మహబూబాబాద్ వెళ్ళును. 2) మహబూబాబాద్ నుండి 10:30 గంటలకు బయలుదేరి 1:30pm వరకు సూర్యాపేట చేరును.3) మధ్యాహ్నం 2:00pm గంటలకు బయలుదేరి సాయంత్రం 4:30pm మహబూబాబాద్ చేరును.4) చివరి ట్రిప్పు 5:00pm కు మహబూబాద్ నుండి సూర్యాపేటకు 7:30 గంటల వరకు చేరుకుంటుంది.. కావున దాట్ల గ్రామ ప్రజలతో పాటుగా మహబూబాబాద్ నుండి సూర్యాపేట వరకు ఉన్న గ్రామ ప్రజలు గమనించి బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోగలరు.

## డాక్టర్ పట్టా పొందిన గిరిజన ఆణిముత్యం!

**తండా ఆశలు నిలబెట్టిన ఓ విద్యావీరుడు భూక్యా వెంకటేశ్వర్లు!!**

**మండల ప్రజలు అభినందనల**



**తొలిసామయం కొత్తగూడ 10**

నడిరోడ్డులో జ్ఞానదీపం వెలిగిందినిశ్శబ్ద గిరిజన తండాలో ఒక గొంతు "డాక్టర్" అనే గౌరవాన్ని పలికించింది!తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా కాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23వ స్నాతకోత్సవంలో, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఓటాయితండా (రేణ్యా తండా)కి చెందిన డాక్టర్ భూక్యా వెంకటేశ్వర్లు విద్యా విభాగంలో పీహెచ్డీ డిగ్రీ స్వీకరించి, తండాలో చరిత్ర సృష్టించారు.వెనుకబడిన గిరిజన గ్రామం నుంచి, వ్యవసాయ కుటుంబంలో జన్మించి,ఎన్నో ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూతండ్రి బిచ్య పంటను పండిస్తే కుమారుడు కలను పండించాడు.సాదిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల నుండి నర్సంపేట ఇంటర్,డిగ్రీ, పీజీ అనంతరం%ౌ% పీహెచ్డీ వరకు తన విద్యా ప్రయాణాన్ని కొనసాగించాడు.చిన్న వయసులో తన గ్రామంలోనే కల్పనను వివాహం చేసుకుని, ఆమెను కూడా ఎం ఈ డి వరకు చదివించటం ఆయన జీవితంలో మరో గొప్ప అధ్యాయం. ఇద్దరు పిల్లల తండ్రిగా, కుటుంబ భాద్యతలు భుజాన వేసుకుని కూడా, లక్ష్యాన్ని వదలకుండా ముందుకెళ్లడం నిజమైన విజేత లక్షణం.తండా గుండెల్లో వెలిగిన జ్ఞాన జ్యోతి%ౌ% వెంకటేశ్వర్లుఇప్పుడు తండా చరిత్రలోనే పీహెచ్డీ పట్టా పొందిన తొలి లంబాడి బిడ్డగా చిరస్థాయిగా నిలిచారు.ఈ విజయం ఒక్క వ్యక్తిగత గౌరవం కాదు%ౌ%ఇది వందలమంది గిరిజన యువతలో "మనకూ సాధ్యం" అనే నమ్మకాన్ని నాటిన స్ఫూర్తి దీపం. డాక్టర్ భూక్యా వెంకటేశ్వర్లు కొత్తగూడ మండల ప్రజలు, ఓటాయితండా గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల అభినందనల వర్షం కురిపించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

**- బీసీ డిక్లరేషన్ ప్రభుత్వం అమలు చేయాలి**

**- ఈ నెల 15న ఇందిరాపార్క్ వద్ద బీసీల మహాధర్నా - బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం రాష్ట్ర నాయకులు**




**ఎల్కతుర్తి, జూలై 10**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకార స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ప్రణీత్ చందర్లు ఎల్కతుర్తిలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి బీసీపీఎఫ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ముందు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ప్రభుత్వము గద్దెనెక్కి కాలయాపన చేస్తుందన్నారు. పార్టీ తరుపున రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం బీసీలను మోసం చేయడమేనన్నారు. 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33శాతం మహిళ రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు ఇవ్వాలని, మాట తప్పి జీవోల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాల ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్లలో 42శాతం బీసీలకు ఇవ్వాలన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయని పక్షంలో పార్టీలకు అతీతంగా బీసీ ప్రజాప్రతినిధులతో పాటు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 15న ఇందిరాపార్క్ వద్ద వార్డు మెంబర్ మొదలుకొని ఎమ్మెల్యే, ఎంపీల వరకు బీసీ ప్రజాప్రతినిధులు, సంఘాలు, అన్ని పార్టీలతో కలిపి ఆందోళన నిర్వహిస్తామన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే సకల జనుల సమ్మె తరహాలో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బీసీల మహా ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సుప్ప ప్రకాశ్, వల్లూరి వీరేశ్, నవీన్ సాగర్, రాజేశ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తంగెడ నగేశ్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, నాయకులు మునిగడప శేషగిరి, చెవుల కొమురయ్య, స్థానిక సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణ, ఇళ్ల స్థలాలపై టీజేఎస్ ఆందోళన

**ఈ నెల 18న తహసిల్దార్ కార్యాలయం ముట్టడి..**




**కేశవపట్నం, జులై 10**

మొలంగూరు గ్రామంలోని సర్వే నెంబర్ 703లో ప్రభుత్వ భూముల ఆక్రమణ, నిరుపేద లకు ఇళ్ల స్థలాల కేటాయింపు లో జాప్యంపై తెలంగాణ జన సమితి (టీజేఎస్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయమై ఈ నెల 18న తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్ హెచ్చరించారు. ఈ ముట్టడిలో అన్ని రాజకీయ పార్టీలు, యువజన, ప్రజా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మోరె గణేష్ మాట్లాడుతూ, ఎంఆర్ఓ, డీపీఓలపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 703లోని ఆక్రమిత ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దురాళ్లను ఏర్పాటు చేసినప్పటికీ, హద్దురాళ్ల లోపల కొందరు భూములను ఆక్రమించి అక్రమంగా రేకుల షెడ్లు, కొట్టాలను నిర్మించారని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాల కింద ప్రతి కుటుంబానికి రెండు గుంటల భూమిని కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని మోరె గణేష్ గుర్తు చేశారు. అయితే, మిగతా ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని, కేటాయించిన ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్, అనుమతులను పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని పలుమార్లు ధర్నాలు, అరెస్టులు, నిరాహార దీక్షలు, నిరసనల ద్వారా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ పలుమార్లు ఆదేశాలు జారీ చేసినా రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంపై నిరసనగా ఈ ముట్టడిని నిర్వహిస్తున్నామని మోరె గణేష్ స్పష్టం చేశారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న ఎంఆర్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు కోరపెల్లి శివప్రసాద్, గాజుల శ్యామ్, మోరె శ్రీకాంత్, దాసారపు శివ స్వామి, మోరె వంశీ, కోరపల్లి శివ సాయి పాల్గొన్నారు.

# కర్ణాటక బాలికకు ఉచిత గుండె ఆపరేషన్

**చొరవ చూపిన దామోదర.. తల్లిదండ్రుల భావోద్వేగం**

**ప్రాణాలు కాపాడిన దేవుడంటూ మంత్రికి కృతజ్ఞతలు**



**హైదరాబాద్, జూలై 10 :** చక్కగా ఆడిపాడే ఎనిమిదేళ్ల వయసులో తమ బిడ్డకు ప్రాణాంతకమైన గుండె జబ్బు ఉందని తేలడంతో ఆ నిరుపేద తల్లిదండ్రుల గుండెల్లో రాయిపడ్డట్లయింది. చికిత్సకు రూ.5 లక్షలు అవసరపడుతుండటం..అంత సొమ్ము వెచ్చించే స్థోమత లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదరను సాయం కోసం అర్థించారు. మంత్రి వెంటనే స్పందించి.. పాపకు నిమ్స్‌లో ఉచితంగా ఆపరేషన్ చేయించడంతో ఆ కన్నవారిలో ఆనందం అర్ణవమైంది. కర్ణాటకకు చెందిన చంద్రకాంత్ దంపతులు హైదరాబాద్ మలక్‌పేట్‌లో ఉంటూ ఓ హోటల్‌లో పని చేసుకుంటున్నారు. బిడ్డ ఐశ్వర్య (8) తరచూ అనారోగ్యానికి గురవుతుండటంతో ఆస్పత్రిలో చూపించారు. పాప గుండె జబ్బు (ఏట్రియల్ సెప్టల్ డిఫెక్ట్)తో బాధపడుతోందని, శస్త్రచికిత్స చేయకపోతే ఆమె ప్రాణాలకే ప్రమాదం అని, ఆపరేషన్‌కు రూ.5లక్షలు ఖర్చవుతుందని అక్కడి డాక్టర్లు చెప్పారు. చంద్రకాంత్ దంపతుల స్వస్థలం కర్ణాటక కావడంతో వారికి ఆరోగ్యశ్రీ కార్డు గానీ, రేషన్ కార్డు గానీ లేవు. బాధిత కుటుంబం మంత్రి దామోదరను కలిసి, పాప పరిస్థితిని వివరించింది. వెంటనే స్పందించిన మంత్రి.. చిన్నారి ఐశ్వర్యను నిమ్స్‌లో చేర్పించారు. ఆమెకు ఆపరేషన్ ఉచితంగా చేయాలని ఆదేశించారు. ఆ మేరకు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 4న గోపాల్, ప్రవీణ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం ఐశ్వర్యకు శస్త్రచికిత్స చేశారు. పాప పూర్తిగా కోలుకోవడంతో ఇంటికి పంపించారు. చంద్రకాంత్ దంపతులు పాపతో కలిసి గురువారం సచివాలయంలో మంత్రి దామోదరను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యావేత్త చుక్కా రామయ్యకు సత్కారం

**పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ రామకృష్ణారావు**



**హైదరాబాద్ సిటీ, జూలై 10 :** గురుపౌర్ణమి సందర్భంగా ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య(99)ను పలువురు ప్రముఖులు కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కొంతకాలంగా వయసురీత్యా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చుక్కా రామయ్య మంచానికే పరిమితమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కె.రామచంద్రమూర్తి, ఎమెస్కో విజయకుమార్‌చుక్కా రామయ్యను గురువారం విద్యానగర్‌లోని ఆయన నివాసంలో పరామర్శిం చారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పుష్పగుచ్ఛం అందించడంతో పాటు పూలమాల, శాలువాతో సత్కరించి, ఆశీస్సులు తీసుకున్నారు. విద్యారంగానికి రామయ్య అందించిన సేవలను ఈ సందర్భంగా వారంతా ప్రస్తావిస్తూ కొనియాడారు. తనను పరామర్శించడానికి వచ్చిన ప్రఖ్యాత సామాజికవేత్త ఆచార్య హరగోపాల్, వనమాల దంపతులను చూసి రామయ్య భావోద్వేగానికి లోనయ్యారు. సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ వాట్సాప్ వీడియోకాల్ ద్వారా చుక్కా రామయ్యకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. వందేమాతరం ఫౌండేషన్ రవీందర్, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరెడ్డితో పాటు వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు రామయ్యకు పాదాలకు నమస్కరించి ఆశీస్సులు అందుకున్నారు. తాను మాట్లాడలేని స్థితిలోనూ వారందరినీ చూసి సంజ్ఞలద్వారా రామయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థులకు గ్రేస్ సొసైటీ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్ పంపిణి



**చర్ల, జులై 10**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోనీ సింగసముద్రం లో గురువారం గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారిచే జి.యస్.యస్ చైల్డ్ కేర్ సెంటర్ కు చెందిన సుమారు 135 మంది నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు , పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులుగా చర్ల ఎస్ ఐ పి కేశవ్ ,పంచాయతీ కార్యదర్శి టి సురేష్ లు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్ ,స్వచ్ఛంద సంస్థ సిబ్బంది మురళీకృష్ణారెడ్డి, సతిష్.లెనిన్ కాలనీ హెచ్ ఎం జి చిట్టిబాబు ,తుర్రం .వీర భద్రం చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది పూజారి .లక్ష్మణ్ .రాజమ్మ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## సమగ్ర ప్రగతిశీల విద్యా విధానం అమలు చేయాలి

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకమైన ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలి**

**బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు బొంకూరి రాజు**




**ఎల్కతుర్తి, జూలై 10**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డిప్యూటీ తాసిల్దార్ భద్రు నాయక్ కు బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు వినతి పత్రం అందించారు తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 26 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో చదువుతున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్న వారే ఉన్నారు విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేకమైన ఆ పాఠశాలకు సొంతదైన ప్రభుత్వ ఉచిత బస్సు సౌకర్యాన్ని విద్యార్థులకు కల్పించాలి ప్రతి నాలుగు గ్రామాలకు సెక్టార్ గా విభజించి అధునూతన సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాల నిర్మించి సెమి రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలి ఒక దేశ భవిష్యత్తు దాని తరగతి గదుల్లోనే నిర్మించబడుతుంది ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైనది విద్య మాత్రమే కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు సింహ భాగం బడ్జెట్ కేటాయింపులు చేసి ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి బడిబాటకు తీసుకెళ్లాలి తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బొంకూరి రాజు ఎర్ర ప్రకాష్ మారుపాక రవి అరుణ్ మొండయ్య తిరుపతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎంపీలకు 40% కోటా ఇవ్వండి

**సీఎంకు ఎంపీ రఘునందన్ లేఖ**

**ఎంఐఎంకు లొంగిపోయిన హైడ్రా: ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**హైదరాబాద్, జూలై 10:** ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు కూడా 40 శాతం కోటా కేటాయించాలని ఎంపీ రఘునందన్‌రావు గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. స్థానిక ఎమ్మెల్యేలకు ఇందులో ఇప్పటికే 40 శాతం కోటా కేటాయించారని, ప్రజల మద్దతుతో గెలిచిన ఎంపీలకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న పథకానికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా అందుతున్నాయని గుర్తు చేశారు. హైడ్రా.. ఎంఐఎంకు లొంగిపోయిందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సల్కం చెరువు మధ్యలో కట్టిన అక్రమ భవనాలను కూల్చివేసేందుకు భయపడుతోందని అన్నారు. మానవత్వం అన్నది ముస్లింల విషయంలోనే వర్తిస్తుంది గానీ, హిందువుల విషయంలో ఎందుకు వర్తింపజేయరని రంగనాథ్‌ను నిలదీశారు. అక్రమంగా ఉంటున్న రోహింగ్యాలను తక్షణం పంపించాలని సీఎం రేవంత్‌కు విజ్ఞప్తి చేశారు.

## బీసీరిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు వద్దు!

**మంత్రి పొన్నంతో జాజుల**

**హైదరాబాద్, జూలై 10:** బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎట్టి పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం బీసీ సంఘాల నేతలతో కలిసి మినిస్టర్స్ క్వార్టర్స్‌లో పొన్నంకు వినతి పత్రం సమర్పించారు. రిజర్వేషన్లపై కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి.. అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదించి చేతులు దులుపుపోకుండా, రాజ్యాంగ భద్రత రావాలంటే తమిళనాడు తరహాలో.. రిజర్వేషన్ల అంశాన్ని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని మంత్రికి శ్రీనివాస్ గౌడ్ వివరించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101